


న్యాయ
సదస్సు
BERNETYX
kinley

# చట్టాలపై అవగాహన అవసరం

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** యువతకు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన అవసరమని, చట్ట పరిధిలో ఉండే హక్కులు, అధికారాలను సైతం తెలుసుకోవాలని ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జేవీవీ సత్యనారాయణమూర్తి అన్నారు. జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో ఏర్పాటైన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవనం సాఫీగా సాగేందుకు చట్టపరిధిలో నడుచుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాలకృష్ణ, డైరెక్టరు వినయ్‌కుమార్, సీఐ నాగ ప్రసాద్, సీనియర్ న్యాయవాది చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జడ్జి జేవీవీ సత్యనారాయణమూర్తి

# ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి



న్యాయి సదస్సులో ప్రసంగిస్తున్న జడ్జి సత్యనారాయణమూర్తి

విజయవాడ లీగల్: విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవరుచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి, 10 అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జేవీవీ సత్యనారాయణమూర్తి అన్నారు. ఉయ్యూరు పట్టణంలోని ఏజీఅండ్ఎస్‌జీ కళాశాలలో ప్రపంచ న్యాయసేవాధికార దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు సోమవారం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ 1987లో ప్రారంభమైనప్పటికీ 1995లో చట్టం చేసినట్లు వివరించారు. పేదలకు ఉచిత న్యాయ సహాయం చేయడమే సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఎవరైనా తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పేనని చట్టం దృష్టిలో అందరూ సమానులే అని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం రాజస్థాన్‌లోని మారుమూల గ్రామంలో మొదలై దేశ వ్యాప్తంగా అమలు అవుతోందని వివరించారు. ప్రైవేటు సంస్థలకు సంబంధించి ప్రభుత్వం ద్వారా సమాచారం పొందవచ్చునని తెలిపారు. నేవీ, ఎయిర్ ఫోర్స్, బీఎస్ఎఫ్, కేబినెట్ నిర్ణయాలు లాంటి కొన్ని కీలక సమాచారం ఇవ్వరాదన్నారు. ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోర్ల అంకా శ్రీనివాసరావు ఈవిటీజింగ్, ర్యాష్ డ్రైవింగ్, ర్యాగింగ్ తదితర చట్టాల గురించి వివరించారు. ఉయ్యూరు సీఐ సిహెచ్ నాగ ప్రసాదు మాట్లాడుతూ పౌర శాస్త్రంలోనే చట్టాలు కొన్ని ప్రాథమిక విధులు, హక్కులున్నాయని, ప్రతి సబ్జెక్ట్ అర్థవంతంగా చదివి, ఇంగ్లిష్‌లో ప్రావీణ్యం పొంది ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. న్యాయవాదులు టి.చంటిబాబు, ప్రతాప్ కుమార్, సురేష్ వివిధ చట్టాలపై అవగాహన కలిపించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర డి.బాలకృష్ణ, డైరెక్టర్ సిహెచ్ వినయ్ కుమార్, గోవాడ వీర్రాజు, న్యాయవాదులు కె.నాగేశ్వరరావు, సన్నం సుదర్శనరావు, పట్టణ ఎస్ఐ ఎండీ షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.

**అందరికి అందుబాటులో న్యాయం**

విజయవాడ లీగల్: అందరికి అందుబాటులో న్యాయం ఉండాలనే దృక్పథంతో న్యాయ సేవాధికార సంస్థ ఏర్పడిందని నగర మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి(పూర్తి అదనం), మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.ప్రతిబాదేవి అన్నారు. సివిల్ కోర్టుల ప్రాంగణంలో న్యాయ విజ్ఞన సదస్సు సోమవారం నిర్వహించారు.

# చట్టాలపై అవగాహన తప్పనిసరి



మాట్లాడుతున్న జడ్జి మూర్తి

ఉయ్యూరు, నవంబరు 9 : ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి, 10వ అదనపు మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ జె.వి.వి.సత్యనారాయణ మూర్తి అన్నారు. ప్రపంచ న్యాయ్యసేవాధికార దినోత్సవం పురస్కరించుకుని సోమవారం ఏజీ అండ్ ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోర్ల అంక శ్రీనివాసరావు, సీఐ నాగప్రసాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ, వినయ్‌కుమార్, వీర్రాజు, నాగేశ్వరరావు, సుదర్శనరావు పాల్గొన్నారు.